# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- ఒక్కపూట పని విధానం అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం

**నర్సాపూర్, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్) :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనీ సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం మాట్లాడుతూ ఈఎస్ ఐలో నామిని పేర్లు చేర్చకపోవడంతో ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే నామిని పేర్లు చేర్చాలని కోరారు. పని చేయాలనీ అధికారులు చెప్తున్నా పనిముట్లు గడ్డపార, కత్తి, కొడవలి, గొడ్డలి ఇవ్వడం లేదు పని ఎలా చేస్తారు కార్మికులు అత్యవసర సమయంలో పనికి ఎప్పుడు పిలిసిన అప్పుడు వచ్చి వార్డులలో పని చేస్తున్నారని వారికి వారంతరపు సెలవులు ఇవ్వాలని కోరారు. రెండు పుటలా పని చేయడం అంటే కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మెదక్ లో ఒక్కపూట నిర్వహిస్తున్నట్లుగా నర్సాపూర్ లో కూడా ఓకే పూట పని చేయించాలని డిమాండ్ చేశారు. అందరు కార్మికుల లాగానే వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ కార్మికుల సమానంగా వేతనాలు ఇవ్వాలని అన్నారు. సంవత్సరంలో ఇవ్వాల్సిన సబ్బులు, బెల్లం, నూనె ఓకే సారి ఇవ్వకుండా 3 నెలలకు ఒకసారి ఇవ్వాలి కార్మికులు వాడుకోవడానికి సులువుగా ఉంటుందని గుర్తుచేశారు. డ్రైవర్స్ కు కార్యాలయం నుండే లైసెన్స్ ఇప్పించాలని కమిషనర్ కీ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, మున్సిపల్ కార్మికులు పుష్ప, రాములు, శంకరయ్య, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- పోచంరాల్ లో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే



**మెదక్ సెప్టెంబర్ 3 (సిరిన్యూస్) :** అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. బుధవారం హవేలి ఘనపూర్ మండలం పోచంరాల్ గ్రామంలో భారీ వార్షాలకు నష్టపోయిన రైతుల పంట పొలాలు,బోరు బావులను పరిశీలించి అన్నదాతలకు మనోధైర్యం కల్పించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టంలో రైతు పాలన నడుస్తుందన్నారు.గత పాలకులు ఏనాడూ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.వానలతో పాడైన వాటిని వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలపై ఫోన్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ తో అక్కడించే మాట్లాడారు.వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరుశురామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్,నోముల శ్రీకాంత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

- గర్భిణీలకు మాతృదేవోభవ కానుకను ప్రారంభించిన రాజిరెడ్డి
- గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ ఐరన్ టానిక్ ల పంపిణీ చేసిన రాజిరెడ్డి



**మాసాయిపేట సెప్టెంబర్ 3 (సిరి న్యూస్) :** మాసాయిపేట మండల కేంద్రంలో మాతృదేవోభవ కానుక కార్యక్రమాన్ని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. బుధవారం మసాయిపేటలో సొంత నిధులతో గర్భిణీ మహిళలకు ప్రోటీన్ మరియు ఐరన్ టానిక్ ఉచిత కిట ఉచిత పంపిణీ చేశారు. గర్భిణీలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందించే లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రజల సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్, మాజీ సర్పంచ్ శంకరప్ప పకీర్, మాసాయిపేట మాజీ ఉప సర్పంచ్ ఉదండపురం నాగరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాంబండ శంకర్ , ముక్క దశరథ, ఎల్లప్ప, శంకర్, వెంకటి, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషి

- ఏంఈఓ నాగేశ్వర్ నాయక్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్) :** మండలం లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నట్లు మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎం పీ డీ ఓ సమావేశ మందిరంలో జరిగిన మండల స్థాయిలోని అన్ని విద్యా సంస్థల ప్రతినిధులు, హెడ్ మాస్టర్ ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి స్కూల్ లో విద్యార్థుల కు అన్ని రకాల సౌకర్యం ఉండాలని అన్నారు. యాజమాన్యాల కనీస బాధ్యత గా గుర్తించి అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే కూలి పోయే భవనాలు ఉంటే పిల్లల ను అందులో ఉంచకూడదని ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల లో త్రాగునీరు అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థుల కు వేరు వేరు గా బాత్రూం సౌకర్యం ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ ఆర్ ఎస్ విధానం విద్యార్థి కి, టీచర్ కు ఇద్దరికీ అమలు చేయాలని, ఈ విషయం లో నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా తగిన చర్యలు ఉంటాయని అన్నారు. అన్ని ఉన్నత పాఠశాలలలో లిప్, పథకం అమలు చేయాలని అన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అందుబాటు లో ఉంచుకుని బోధన చేయాలని చెప్పారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయం లో స్థలం ఉన్న చోట మొక్కలు నాటాలని తెలిపారు. స్థలం లేని చోట విద్యార్థుల ఇళ్ళ వద్ద మొక్కలు నాటించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం పేరెంట్ టీచర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మండలం లోని వివిధ పాఠశాల ల హెడ్ మాస్టర్ లు, సి ఆర్ పీ లు పాల్గొన్నారు.

# ఫొటో గ్రాఫర్ల కృషి అభినందనీయం




- ఫొటో ఎక్స్ పో పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

**మెదక్ సెప్టెంబర్ 3 (సిరిన్యూస్) :** ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా ఎస్పీ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల పండగ,ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వున్నా ఫోటో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం యొక్క కార్యక్రమాల గురించి వివరించగా ఎస్పీ వారిని అభినందించారు. ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 19,20,21 తేదీలో హైదరాబాద్ లో జరిగే ఫోటో గ్రాఫర్ల పండగ ఫోటో ఎక్స్పోను విజయవంతం చేయావలసిందిగా కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బండ చంద్ర శేఖర్,కోశాధికారి కూచిన శ్రీధర్ లు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల ఫోటో గ్రాఫర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఫోటో గ్రాఫర్స్ కు అడగగానే తగిన సమయం ఇచ్చిన ఎస్పీ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్,జిల్లా ఉపాధ్యక్షులు నవ్య రామకృష్ణ, సలహాదారులు మంద రామకృష్ణ,లక్ష్మణ్,హరీష్, నరేష్,విగ్నేష్,బెట్టింగ్ రాజు, సంతోష్,సుదీర్,వరద రాజు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.